క్లుప్తంగా

ఆధ్యాత్మికత ఉట్టి పడేలా రంగులు

అన్నదానం, లడ్డూపోటీలను పరిశీలించిన దేవదాయ శాఖ కమిషనర్

ఇంద్రకీలాద్రి(విజయవాడపశ్చిమ): ఆలయ పరిసరాల్లో ఆధ్యాత్మిక వెల్లివిరిసేలా అన్ని భవనాలకు ఒకే తరహా రంగులు వేయాలని దేవదాయ శాఖ కమిషనర్ రామచంద్రమోహన్ దుర్గగుడి అధికారులకు సూచించారు. శ్రీదుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థాన ప్రాంగణంలో నూతనంగా నిర్మిస్తున్న అన్నదాన భవనం, లడ్డూపోటీలను శనివారం పరిశీలించారు. కమిషనర్ వెంట రైర్మన్ బొప్పా రాధాకృష్ణ, ఈఓవో కిషోర్‌కుమార్, ట్రస్ట్ బోర్డు సభ్యులు ఉన్నారు. సుదూర ప్రాంతాల నుంచి విచ్చేసే భక్తులకు అమ్మవార సన్నిధికి చేరుకునేసరికి ఎలాంటి ఇబ్బందులకు తావులేకుండా రంగులను ఎంపిక చేయాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. లడ్డూ పోటీ వెలువడిన పిదప రంగుల శాంపిల్స్‌ను పరిశీలించి పలు సూచనలు ఇచ్చారు. పెయింటింగ్, షెల్టరింగ్ పనులను పరిశీలించిన అనంతరం సెల్లార్‌కు చేరుకున్నారు. సెల్లార్‌ను పూర్తి స్థాయిలో భక్తుల అవసరాలకు వినియోగించాలని చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం మహామండపం 7వ అంతస్తులోని ప్రాకార ప్రాంగణ్ణ సందర్శించారు ప్రాకార మండపానికి వేసిన రంగుల తరహాలోనే నూతన భవనాలను పెయింటింగ్ జరగాలన్నారు. కమిషనర్ చర్యలపట్ల ట్రస్ట్ బోర్డు సభ్యులు అభ్యాదు శ్రీనివాసరావు, పి.రాఘవేంద్రరావు, ఈతమ ఎర్.యూదేవి, ఆసిస్టెంట్ కమిషనర్ రంగారావు, ఇంజినీరింగ్ విభాగం అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాద బాధిత కుటుంబానికి రూ.76 లక్షల పరిహారం

విజయవాడఓఎల్: రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన వ్యక్తి కుటుంబ సభ్యులకు ఏడవ అదనపు జిల్లా జడ్జి బి.అప్రమేయ విజయవాడ కోర్టులో శనివారం జరిగిన లోక్ అదాలత్‌లో రూ.76 లక్షల పరిహారం ప్రకటిస్తూ అవార్డు జారీ చేశారు. ఈ.శ్రీనివాస్ అనే వ్యక్తుల్ని ఉపాధ్యాయుడు 2025లో జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించారు. ఆయన భార్య ఒక్కటి (ప్రసన్న), కుమార్తె, కుమారుడు బీమా కంపెనీ నుంచి కోటి రూపాయలు పరిహారం కోరుతూ న్యాయవాది ఇనంలెట్టి ఉషాశ్రీచరణ్ ద్వారా కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దోళ మండలం జనరల్ ఇన్యూరెన్స్ కంపెనీ రూ.76 లక్షలు పరిహారం ఇవ్వాలంటు ఆంగీకరించారు. ఇరుపక్షాలు రాజీ మార్గంలో తేసు పరిష్కరించుకోవటానికి అంగీకరించడంతో న్యాయమూర్తి అభ్రమేయ ఇరుపక్షాల న్యాయవాదులు సమక్షంలో బాధితులకు అవార్డు కాపీ అందజేశారు.

విహార యాత్ర మిగిల్చిన విషాదం

- వియత్నాం దేశంలోని ఫు క్వాక్‌లో పడవ ప్రమాదంలో మచిలీపట్నంకు చెందిన జయశ్రీ దుర్మరణం
- ప్రాణాపాయ స్థితి నుంచి బయటపడిన ఆమె భర్త, ప్రముఖ వ్యాపారి గెల్లి కిషోర్

భార్యాభర్తలతో గెల్లి కిషోర్(ఫైల్)

వియత్నాం ఆస్పత్రి ఐసీయూలో గెల్లి కిషోర్

మచిలీపట్నంటౌన్: వియత్నాం దేశంలోని ఫు క్వాక్ సముద్ర తీరంలో శనివారం ఉదయం జరిగిన ఘోర పర్యాటక బోటు ప్రమాదంలో కృష్ణాజిల్లా మచిలీపట్నంకు చెందిన ప్రముఖ వ్యాపారవేత్త గెల్లి కిషోర్ భార్య మరణించింది. కిషోర్ ప్రాణాపాయ స్థితిలో ఉండగా, ఆయనకు సీసీఆర్ చేయడంతో ప్రాణాపాయ స్థితి నుంచి బయట పడినట్లు తెలిస్తోంది. ఈ ఘటన మచిలీపట్నంలో తీవ్ర విషాదాన్ని నింపింది. లావా సెల్ కంపెనీ తమ వ్యాపార భాగస్వాములు, డీలర్లను ప్రోత్సహించేందుకు ఏర్పాటు చేసిన విదేశీ పర్యటనలో భాగంగా గెల్లి దంపతులు విహారయాత్రకు వెళ్లారు. మూడు రోజుల క్రితం ఈ టూరిస్టు వెళ్లారు. వీరు శనివారం వియత్నాంలోని ఫు క్వాక్ ప్రాంతంలో ఎన్ థోచ్ ద్వీప సమూహం సమీపంలోగల హోస్ మీ రుబీ పర్యాటకులతో కలసి స్పీడ్‌బోట్‌లో విహారయాత్రకు బయలుదేరారు. సముద్రంలో ఒక్కసారిగా వాతావరణం మారడంతో బలమైన గాలులు, ఎత్తైన కెరటాలు దాడికి దిగాయి. గెల్లి కిషోర్ మచిలీపట్నంలో కిక్స్ సామగ్రి దుకాణంతో పాటు లాడ్జ్ నడిపేవారు. సముద్రంలో ఒక్కసారిగా వాతావరణం మారడంతో బలమైన గాలులు, ఎత్తైన కెరటాల దాడికి బోటు అదుపు తప్పి బోల్తా పడింది. ప్రమాద సమయంలో బోటులో ఉన్న పలువురు సీటిలో చిక్కుకోగా, సహచరుల బృందాలు వెంటనే సహాయక చర్యలు ప్రారంభించాయి. ఈ ప్రమాదంలో ఆంధ్రప్రదేశ్, తమిళనాడుకు చెందిన యాత్రికులు సహా మొత్తం 32 మంది మృతి చెందినట్లు వియత్నాం ప్రభుత్వం అధికారికంగా ప్రకటించింది. మృతులల్లో మచిలీపట్నానికి చెందిన గెల్లి జయశ్రీ ఉన్నారు. స్థానిక సర్కులేటేరు టలోగ్ కంచి కామాక్షమ్మ ఆలయ సమీపంలో సాయిబాబా గుడి పక్కన నివాసముండే గెల్లి కిషోర్ భార్య జయశ్రీ మృతితో గెల్లి కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు శోకసంద్రంలో మునిగిపోయారు. ఈ విషాద వార్త తెలిసిన వెంటనే స్థానిక వ్యాపార వర్గాలు దిగ్భ్రాంతి చెందాయి. గెల్లి కిషోర్ మచిలీపట్నంలో కిక్స్ సామగ్రి దుకాణంతో పాటు లాడ్జ్ నడిపేవారు. ఈ ప్రమాదం సమాచారం తెలియగానే కృష్ణ జిల్లా కలెక్టర్ డి.లక్ష్మీశ, ఈ విషాదాన్ని తట్టుకునే మనో ధైర్యం కలగాలని ఆకాంక్షించారు.

మృతి చెందిన గెల్లి జయశ్రీ

కలెక్టర్‌ను సంప్రదించిన కిషోర్ కుమారుడు ఆకాశ్

వియత్నాంలో పడవ ప్రమాదంలో మృతి చెందిన తన తల్లి జయశ్రీ మృతదేహంతో పాటు ప్రాణాపాయం నుంచి బయటపడ్డ తండ్రి కిషోర్‌ను సన్నద్ధానికి తీసుకొచ్చేందుకు చర్యలు తీసుకోవాలని ఆకాశ్ జిల్లా కలెక్టర్ డీకే బాలాజీని కోరారు. కృష్ణాజిల్లా రాంబర్ ఆఫ్ కామర్స్ మాజీ అధ్యక్షుడు మామిడి మురళీకృష్ణ కూడా కలెక్టరుకు విజ్ఞప్తి చేయటంతో స్పందించిన కలెక్టర్ ఎంబసీ అధికారులతో మాట్లాడి జయశ్రీ మృతదేహాం త్వరితగతిన మచిలీపట్నంకు తీసుకువచ్చేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ విషాద ఘటనపై మచిలీపట్నంలోని ప్రజాప్రతినిధులు, వ్యాపారవేత్తలు, వివిధ సంఘాల నాయకులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. కిషోర్ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ విషాదాన్ని తట్టుకునే మనో ధైర్యం కలగాలని ఆకాంక్షించారు.

దేవస్థాన కౌంటర్‌లో ప్రయివేటు వ్యాపారం

అనధికారికంగా మన్నీలు, పూజా సామగ్రి విక్రయం

ఓల్డ్ టిల్మోలోని దేవస్థాన కొబ్బరి కాయల కౌంటర్

ఇంద్రకీలాద్రి(విజయవాడపశ్చిమ): దేవస్థానానికి చెందిన కౌంటర్‌లో అనధికారికంగా పూజా సామగ్రి, చున్నీలు విక్రయిస్తున్న ఆలయ ఉద్యోగిపై ట్రస్ట్ బోర్డు సభ్యుడు ఫిర్యాదు చేశారు. ఈ ఘటనపై ఆలయ ఏఈవోపై ట్రస్ట్ బోర్డు సభ్యుడు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేయడంతో సదరు ఉద్యోగిపై చర్యలకు దేవస్థానం సిద్ధమైంది. శ్రీదుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థాన ఉద్యోగిని వద్ద ఘాట్ రోడ్డులోని పాంగళి షెడ్డు వద్ద కౌంటర్‌లో దేవస్థానం తరపున లీరలు, కొబ్బరి కాయలు విక్రయిస్తుంటుంది. కొంతకాలంగా సదరు ఉద్యోగిని అనధికారికంగా ముక్క లీరలతో పాటు చున్నీలు, కొబ్బరికాయలు, పసుపు, కుంకుమలను విక్రయించగోరిండ. దీనిపై నిహూ పెట్టిన ఆలయ ట్రస్ట్ బోర్డు సభ్యుడు అభ్యాదు శ్రీనివాసరావు సదరు కౌంటర్‌ను తనిఖీ చేసిన తరుణంలో రికార్డులో ఉన్న స్టాక్ కంటే ఇదనంగా స్టాక్ ఉండడమే కాకుండా దేవస్థానం జారీ చేసిన సామగ్రి కంటే అదనంగా పూజా సామగ్రి ఉండటాన్ని గుర్తించారు. దీంతో అమిను ప్రశ్నించడమే కాకుండా అక్రమంగా దాన్ని ప్రయివేటు వ్యాపారానికి సంబంధించిన సామగ్రిని గుర్తించారు. దీనిని తన సెల్‌ఫోన్‌లో ఫొటోలు, వీడియోలు తీసి భద్రపరచుకున్నారు. కొబ్బరి కాయల కౌంటర్ వద్దగే పాంగళి షెడ్డులో ఒక పొంగళి పదుకుకునేందుకు గ్యాస్ పొయ్యి పిని యోగించినందుకు రూ.30 వేసులు చేయాలి అం దగా, మరో ఉద్యోగిని టి.లక్ష్మి భక్తుల నుంచి అక్ర

ఓటర్ల భాగస్వామ్యమే ఓటు భద్రతకు భరోసా

- గమ్మనికి చేరువైన సర్ ప్రక్రియ
- అధికారం కూడా కొనసాగింపు
- 14తో ముగియనున్న ప్రక్రియ
- ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ జి.లక్ష్మీశ

గంటుపల్లి(ఇబ్రహీంపట్నం): ఓటర్ల భాగస్వామ్యంతోనే ఓటు భద్రతకు భరోసా కలుగుతుందని కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు. మండలంలోని గంటుపల్లిలో ఆయన శనివారం పర్యటించారు. సర్ ప్రక్రియ జరుగుతున్న తీరుతెన్నులను ఎంపీడీవో శకుంతల, తహసీల్దార్ శ్రీనివాసమూర్తితో కలిసి పరిశీలించారు. ఎన్యూమరేషన్ ఫారాల స్వీకరణ, డిజిటలైజేషన్ పురోగతి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో భాగంగా ఎన్యూమరేషన్ ఫారాల సమర్పణ గడువు ఈనెల 14తో ముగియనున్నందున ఇంకా ఎన్యూమరేషన్ ఫారాలు సమర్పించని ఓటర్లు ఫారాలు బీఎల్‌ఓలకు అందజేయాలన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారం కూడా సర్ ప్రక్రియ కొనసాగుతుందన్నారు. ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని సౌకర్యాలకార్యాల్లో ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ప్రతి ఓటరు ఈ ప్రక్రియలో భాగస్వామి కావడం ద్వారా ఓటర్ల జాబితా మరింత పారదర్శకంగా రూపొందుతుందన్నారు. చివరి రోజు వరకు వేచి చూడకుండా వెంటనే ఎన్యూమరేషన్ ఫారాన్ని సమర్పించి ప్రజాస్వామ్య బద్ధత బలోపేతానికి తమ వంతు బాధ్యత నిర్వర్తించాలని ఓటర్లకు కలెక్టర్ లక్ష్మీశ విజ్ఞప్తిచేశారు.

గుర్తు తెలియని వ్యక్తి మృతి

రామవరప్పాడు: విజయవాడ రూరల్ మండలం నిడమానూరులో శనివారం ఓ గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందాడు. మృతుడు (60) గులాబీ, తెలుపు, బ్లూ రాయల కలిగిన ఫుల్ హ్యాండ్ టీ షర్ట్ ధరించి ఉన్నాడు. ఈ వ్యక్తి గ్రామంలోని సీబీబ్యూనీ గోదాము వద్ద నున్న బస్‌స్టాప్‌లో గత కొన్ని రోజులుగా ఉంటున్నాడు వివరాలు అడిగితే చెప్పడాడు కాదు స్థానికులు తెలిపారు. బస్‌స్టాప్‌లో కూర్చున్న స్థితిలోనే మృతి చెందడాన్ని ఉదయం స్థానికులు గుర్తించి పమమక పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మృతుడి గురించి ఆచూకీ తెలిసిన వారు పమమక పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ 84406 27098కు సమాచారం అందించాలని సూచించారు.

సర్ పై టీడీపీ నేతల పెత్తనం

ప్రొద్దుటూరు పంచాయతీలో ఎన్యూమరేషన్ ఫారాలు పూర్తి చేస్తున్న టీడీపీ నేతలు

కండిపాడు: ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ ప్రక్రియపై టీడీపీ నేతలు పెత్తనం సాగిస్తున్నారు. ఆఖరికి బీఎల్‌ఓలు చేయాల్సిన పనులను సైతం టీడీపీ నేతలు చేస్తూ ఆలంతా తమ ఇష్టానికి వ్యవహరిస్తున్నారు. మండలంలోని ప్రొద్దుటూరు గ్రామంలో టీడీపీ నేతల పెత్తనం తారస్థాయికి చేరింది. ఓటర్ల వద్ద ఉన్న ఎన్యూమరేషన్ ఫారాలు, ప్రుఫీ కరణ పత్రాలు, ఫొటోలను టీడీపీ నేతలే దగ్గరుండి సేకరిస్తున్నారు. స్థానిక వలంటీర్ల కార్యాలయాన్ని వేదికగా చేసుకుని ఎన్యూమరేషన్ ఫారాలను వారే పూర్తి చేస్తున్నారు. ఆక్కడికి ఆగుకుండా జాబితాలో నింపేసే వివరాలను ఐటీటీడీ యాప్‌లోనూ నమోదు చేస్తున్నట్లు వివరిస్తున్నాయి. మరో వైపు ఓటర్లకు అందించాల్సిన ఎన్యూమరేషన్ ఫారాలను కూడా గతంలో గ్రామానికి చెందిన టీడీపీ నేతలు అందించారని, అవి కాస్త ఓటర్లు పోగొట్టుకోవటం తో అధికారులతో మాట్లాడి తిరిగి ఓటర్లకు ఫారాలు

బస్ డ్రైవర్‌పై దాడికి నిరసన

దర్నా చేస్తున్న కార్మికులు, డ్రైవర్లు

గుడివాడరూరల్: గుడివాడ-విజయవాడ హెయిర్ బస్ డ్రైవర్‌పై మానకొంచ వద్ద దాడి జరగడాన్ని నిరసిస్తూ గుడివాడ ఆర్టీసీ డిపోలో ఏపీఎస్ఆర్టీసీ హెయిర్ బస్సుల యూనియన్ కార్మికుల యూనియన్ ఆధ్వర్యంలో డ్రైవర్లు, కండక్టర్లు శనివారం బంకేట్ దిగారు. డిపో పరిధిలోని 43 హెయిర్ బస్సులను డ్రైవర్లు, కండక్టర్లు నిలిపివేయడంతో జిల్లాలో ప్రయాణికుల రాకపోకలకు ఇబ్బందులు తలెత్తాయి. దీంతో విద్యార్థులు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఆర్టీసీ డిపో ముందు ఆందోళన చేపట్టిన కార్మికులతో డిపో మేనేజర్ సునీల్‌కుమార్ చర్చలు జరిపారు. దాడి చేసిన వారిపై చర్యలు తీసుకునే వరకు అందోళన ఆపేది లేదని కార్మికులు, డ్రైవర్లు, కండక్టర్లు స్పష్టం చేశారు. ఈ ఆందోళనకు సీఐటీయూ నాయకుడు ఆర్పీవీ రెడ్డి మద్దతు తెలిపారు. దాడికి గురైన బాధిత డ్రైవర్ దుర్గారావు మాట్లాడుతూ శుక్రవారం సాయంత్రం కానూరు వద్ద ఓ యువకుడు బస్సు ఆపమని అడిగారని, సీట్లు ఖాళీ లేక పోవడంతో కొంత దూరం వెళ్లి బస్సు ఆపాన న్నారు. దీంతో ఆ యువకుడు దుర్భాషలాడాడని, దీనికి ప్రశ్నిగా తాను స్పందించానన్నారు. అక్కడ నుంచి బయలుదేరి బస్సు ఎక్కగానే మరోసారి దాడి చేశాడని తెలిపారు. ఈ ఘటనపై ఆర్టీసీ అధికారులు, పోలీసులు స్పందించి తమకు రక్షణ కల్పించాలని కోరారు. ఈ ఘటనపై సీఐటీయూ నాయకుడు ఆర్పీవీ రెడ్డి మాట్లాడుతూ కార్మికుల పట్ల ఇలా దాడులు జరుగుతున్నాయన్నారు. డ్రైవర్లపై దాడులకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. నిరసన కార్యక్రమంలో బిల్లింగ్ వర్కర్స్ నాయకుడు దేవాని కొండ, యూనియన్ నాయకులు టి.రేణ, జి.మహేష్, ఎం.నాగార్జున, ఎం.పవన్‌కుమార్, జాజుల మురళి, యోహాను, అప్పలరాజు, అయ్యప్ప, యాసిన్ పాల్గొన్నారు.

లోక్‌అదాలత్‌లో 26,805 కేసులు పరిష్కారం



నందిగామ లోక్ అదాలత్‌లో కక్షిదారులతో న్యాయమూర్తి శ్రీనివాసరావు

సాక్షి, విజయవాడ : విజయవాడ కోర్టులో మండల న్యాయ సేవాధికార కమిటీ ఛైర్మన్, రెండవ అదనపు జిల్లా జడ్జి ఎం.సుధీర్ కుమార్ ఆధ్వర్యంలో శనివారం మెగా లోక్ అదాలత్ నిర్వహించారు. ఈ లోక్ అదాలత్‌కు జిల్లాలోని పలు కోర్టుల పరిధిలో ఉన్న 15 మండల న్యాయమూర్తుల ఆధ్వర్యంలో 15 బెంచ్‌లను ఏర్పాటు చేశారు. మొత్తం 437 సివిల్ కేసులు, 29 క్రీ టీటీగేస్ కేసులు, 26,339 క్రిమినల్ కేసులు, మొత్తం 26,805 కేసులను పరిష్కరించినట్లు రెండవ అదనపు జిల్లా జడ్జి సుసీల్ నాయక్ తెలిపారు.

11 ఏళ్ల నాటి కేసుకు మోక్షం

నందిగామ టౌన్: పదహారేళ్లుగా పరిష్కారానికి నోచుకోని పార్టిషన్ దావా కేసును జాతీయ లోక్ అదాలత్ ద్వారా రాజీ మార్గంలో పరిష్కరించినట్లు 16వ అదనపు జిల్లా న్యాయమూర్తి పగడాల శ్రీనివాసరావు తెలిపారు. పట్టణంలోని కోర్టు సముదాయం ఆవరణలో శనివారం జాతీయ లోక్ అదాలత్ నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ జగ్గయ్యపేట మండలం చిలకలూరు గ్రామానికి చెందిన గుంజా శ్రీనివాసరావు తన తండ్రి మరణానంతరం 2015లో జిల్లా కోర్టులో పార్టిషన్ దావా దాఖలు చేశారన్నారు. రూ.ఐదు కోట్ల విలువ చేసే ఎనిమిది ఎకరాల వ్యవసాయ భూమిని, ఇల్లును సంబంధిత దావాను నలుగురు కుమార్తెలు, నలుగురు కుమారులతో మాట్లాడి పరిష్కరించినట్లు తెలిపారు. ఏళ్ల తరబడి పరిష్కారానికి నోచుకోని కేసులను లోక్ అదాలత్ ద్వారా పరిష్కరించుకుని విలువైన సమయాన్ని ఆదా చేసుకోవాలని చెప్పారు. కక్షిదారులకు లోక్ అదాలత్‌పై అవగాహన కలిగించి ఏళ్ల తరబడి సాగుతున్న కేసును లోక్ అదాలత్ ద్వారా పరిష్కరించుకుని కృషి చేసిన సీనియర్ న్యాయవాది ఈశ్వరప్రసాద రంగారావును ఆయన అభినందించారు.

431 కేసులు.. రూ. 9.24 కోట్లు..

నందిగామలోని 16వ అదనపు జిల్లా జడ్జి కోర్టు, సీనియర్ సివిల్ జడ్జి కోర్టు, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు, అడిషనల్ జ్యూడిషియల్ ఫస్ట్‌క్లాస్ మేజిస్ట్రేట్, సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టుల పరిధిలోని 431 కేసులను లోక్ అదాలత్ ద్వారా పరిష్కరించి రూ.9,24,55,107లను కక్షిదారులకు అందించినట్లు న్యాయమూర్తి శ్రీనివాసరావు తెలిపారు. ఏటీటీ పాటు జరిమానాలు విధించిన 11 మే కేసులు పరిష్కారమైనట్లు చెప్పారు. కార్యక్రమంలో న్యాయమూర్తులు వసవల్లి సత్యలక్ష్మీప్రసన్న, షేర్ లయాక్, వందన, న్యాయవాదులు మన్నెం నారాయణరావు, మట్టా ప్రసాద్, అద్దంకి మణిబాబు, ఆనందం విజయకుమార్, చిదుమాలిక్ కిరణ్, మంగయ్య, న్యాయవాదులు పాల్గొన్నారు.

పంజాబ్ నేషనల్ బ్యాంక్ ...మీతోనుంటాని మరో మాట! (భారత ప్రభుత్వ రంగ సంస్థ)

SAMB, చెన్నై, 4వ అంతస్తు, సెంచేరి టవర్, నెం.46-49, రాయపేట హై రోడ్డు, చెన్నై - 14. మొబైల్: zs8341@pnb.bank.in ఫోన్: 044-28112261-90

స్థిరాస్తుల వేలం కొరకు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) & 9(1) ప్రకారం సాధారణ ప్రజలకొరకానికి ఇ-వేలం నోటీసు

సెక్యూర్డ్ క్రెడిటర్ అయిన మేనేజర్ పంజాబ్ నేషనల్ బ్యాంక్ యొక్క అధీకృత అధికారి, సెక్యూరిటీ యాక్ట్, 2002 లోని సెక్షన్ 13(2) క్రింద తేదీ 06.06.2022న జారీచేసిన (తనఖాదారులు) వారికి కిమాండ్ నోటీసు జారీ చేశారు. ఈ తర్వాత కూడా డిఫాల్ట్ కొనసాగడం వల్ల, సదరు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద దిగువ పేర్కొన్న అప్పులను తేదీ 12.08.2022న సింబాలిక్ స్వాధీనం మరియు తేదీ 07.12.2022న భౌతిక స్వాధీనం తీసుకోవడం జరిగింది. దీనిద్వారా సాధారణ ప్రజలకు మరియు ప్రత్యేకంగా ఋణగ్రహీతలకు మరియు హామీదారులకు తెలియజేయడమేమంటే, సెక్యూర్డ్ క్రెడిటార్లు అప్పుల్పార్థ్ చేయడానికి ప్రధానంగా, దిగువ వివరించిన ఆస్తులతో పేర్కొన్న, తేదీన **"ఎక్కడ ఏమి ఉన్నది అట్టుగా అలానే మరియు అట్టుగా ఏమున్నదో అలే పద్ధతిన్నా** విక్రయించబడతాయి. దిగువ పేర్కొన్న ఋణగ్రహీతలకు మరియు హామీదారులకు సంబంధించిన సెక్యూర్డ్ సెక్యూర్డ్ క్రెడిటార్లకు కాలపరిమితి మొత్తం **రూ.73,16,13,236.91** పై (అక్షరాల పెన్నిమిది మూడు కోట్ల పదహారు లక్షల పదమూడు వేల రెండు వందల ఆరవై ఆరు రూపాయలు రొండు లక్ష్ల పైబడి మాత్రమే) **(తేదీ: 30.06.2026 నాటికి)** మరియు పైన్తూగా పెర్కొనిన వడ్డీ మరియు వర్తించే ఇతర ఖర్చులు, ఖర్చులు మరియు మరియు వ్యయాలు కిరకరే కోసం ఈ విక్రయం నిర్వహించబడుతుంది.

ఋణగ్రహీతలు / హామీదారుల / వివరాలు:

1. యెన్నపోగు రాజా మార్కెట్ ఆలో మెఖానిక్, ప్రొపరీ బయిడిన్, 2) ఆర్.ఎస్.నెం.63/13, 63/14, 63/15, 63/16, ఇ.నెం.5-110, మేమంతో ప్రైవే నెం.5, ప్రధానమంత్రి గ్రామం, విజయవాడ - 521108 & 3) ఇంటి నెం. 40-15-8/2, నందనమారి వారి వీధి, ఇంద్రకీలర్ కాలనీ, విజయవాడ - 520010. 2. మాధవి సుబ్రహ్మణ్య (మరణించినారు) వారి చట్టబద్ధమైన వారసులు పేరూ : మాధవి శారదా దేవి మరియు జనమంజు, 3. మాధవి చంద్రమౌళి, 4. మాధవి మేఘగౌరీ, 5. మాధవి మిలిట్ట శ్రీనాథ్, 6. మాధవి మధుసూదన తల్లి శ్రీనివాస్ & వారిక అందరి చిరునామా: ఇంటి నెం.40-15-8/2, నందనమారి వారి వీధి, ఇంద్రకీలర్ కాలనీ, విజయవాడ - 520010.

తనఖా ఆస్తి వివరములు

కృష్ణా జిల్లా, గుణపల నెల్ రిజిస్ట్రేషన్, విజయవాడ రూరల్ మండలం, ప్రకాశంపురం గ్రామ పంచాయతీ పరిధిలో, ప్రకాశంపురం గ్రామము, అసెస్మెంట్ నెం.63/13, 63/14, 63/15, 63/16లోని మొత్తం 7381 చదరపు వీస్తీర్ణం గల భూమి. 2) 7381 చదరపు వీస్తీర్ణంలో రోడ్డు విస్తరణకు గుర్తించి పిరికూడ 658.05 చదరపు అడుగుల, మిగిలిన ప్లాట్ పరిధిలో 6721.95 చదరపు మరియు అందు గల అనేక భవనం యొక్క అన్ని తీ మరియు సమస్తమైనవి, తుడీ : లేదు మాగంటి మెయిలీశ్వర్ గారి పేరున కలదు. హద్దులు: తూర్పు: సీస్ కార్పొరేషన్ ఆంధ్రప్రదేశ్ వారి ఆస్తి, దక్షిణం: సెమినరీ ప్రైవే రోడ్డు, పడమర: 16.00 అడుగుల వెడల్పు గల మెయిన్ రోడ్డు, ఉత్తరం: ప్రైవేట్ కాలువ గట్టు.

సెక్యూర్డ్ అసెట్స్ యొక్క Latitude and Longitude: 16.522641, 80.589058(సుమారుగా)

రిజర్వుడ్ ధర: రూ.52,50,00,000/-	ధరావతు: రూ.5,25,00,000/-
పైన పేర్కొన్న ఆస్తులు బ్యాంకర్లకు తెలిసిన ఏవైనా ఎన్‌కంబరెన్స్ : వీటి లేదు	
ధరావతు డిపాజిట్ చేయుటకు చివరి తేది	29.07.2026, సా॥ 5.00 గం॥ వరకు
అర్హతగల అధికారితో మముంచక్క అపాయింట్‌మెంట్‌తో ఆస్తుల పరిశీలన తేది	18.07.2026
ఇ-వేలం తేదీ & సమయం	30.07.2026 ఉ॥ 11.00 గం॥ నుండి సా॥ 4.00 గం॥ వరకు
బిడ్ మల్టిప్లైయర్ (కనీస బిడ్ పెంపు విలువ) : రూ. 5,00,000/-	
సంప్రదింపవలసిన వ్యక్తి : శ్రీ. జయకుర్ రాపు (బిడ్ మేనేజర్) 9866270552	

SARFAESI చట్టం, 2002 లోని సెక్షన్ 8(6) & సెక్షన్ 9(1) ప్రకారం పబ్లిక్‌కు నోటీసు

సమయం నిలువరించడం: ఈ విక్రయం సెక్యూర్డ్ ఇంటర్స్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లో నూరించిన నిబంధనలు & షరతులకు మరియు పరిధి కిందుగ షరతులకు లోబడి జరుగుతుంది. 1. ఆస్తుల **"ఎక్కడ ఏమి ఉన్నది అట్టుగా అలానే పద్ధతిన్నా"** విక్రయించబడతాయి. 2. పైన పేర్కొన్న సెక్యూర్డ్ అప్పులకు సెక్యూర్డ్ అప్పులకు మరియు ఆస్తులకు సంబంధించిన ఏవైనా ఎన్‌కంబరెన్సులు ప్రకారం పేర్కొనబడినవి. అయితే ఈ ప్రకటనలోని ఏవైనా లోపాలు, తప్పులు ఉన్నట్లయితే లేదా లోపాలు అధికారి ఆధీనంలో లేకపోతే అవి బాధ్యత కాదు. 3. విక్రయం చేయడానికి సంబంధించిన షరతులు మరియు నిబంధనలు బ్యాంక్ వెబ్‌సైట్ https://www.baanknet.com సెక్యూరిటీలో అందుబాటులో ఉన్నవి. 4. ఇ-వేలం ప్రైవేట్ పార్టీల ద్వారా తేదీ.30.07.2026న ఉదయం 11.00 గం॥ నుండి సా॥ 04.00 గం॥ వరకు నిర్వహించబడుతుంది. 4. నిబంధనలు మరియు షరతులతో కూడిన ఆస్తుల వివరాలు మరియు షరతులు కోసం, దయచేసి https://www.baanknet.com & www.pnbindia.in చూడండి.

తేదీ: 10-07-2026 అధీకృత అధికారి, పంజాబ్ నేషనల్ బ్యాంక్, (ప్రతినిధి: చెన్నై) SAMB, చెన్నై (సెక్యూర్డ్ క్రెడిటర్)

సాక్షి సండే క్లాసిఫైడ్స్

Education

- ప్రీమెడ్ మెడికల్ ఎడ్యుకేషన్ 100% పాస్ గ్యారంటీ ISO 9001:2015 Certified. APCSS ద్వారా 10th, Inter, నాగార్జున, ఆంధ్రా యూనివర్సిటీ ద్వారా BA, B.Com, B.Sc, M.Com, MBA, MCA లు. 99463 09940 [P-7799]
- 10th & ఇంటర్ ఫెయిల్ అయ్యారా! Don't Worry, Passed in October Exams. ఆంధ్రా & నాగార్జున యూనివర్శిటీల ద్వారా Degree, PG, MBA, MCA, టన్నల్ కాలేజీ, (Since: 2001) Contact ✆ 99486 65678 [P-18]

PARAMEDICAL COURSE

- 2026-2027 విద్యా సంవత్సరమునకు DMLT Course, DMRT, DOA, D.Anaes, D.Dialysis, Inter MLT, MPHW (F) కోర్సులకు అడ్మిషన్లు జరుగుచున్నవి. తమిళనాడు జనిస్టిట్యూట్, విజయవాడ. ✆ 98482 42880 [P-294]

Real Estate

HOUSE FOR SALE

- Indp House N/F, in 10/3 At Agraham, Guntur, G+1, 5BHK Duplex House, 297 sq.yds.Built Up Area: 4320 sft. Ph: 8096434999, [PA-1881]

PLOT FOR SALE

- VJA, పెనమలూరు, L.P. No. 104/25, ఉయ్యూరు CRDA LP No. 158/2026, ఓపెన్ ప్లేట్లు, హౌసింగ్ పర్పెజెస్, & బ్యాంక్ లోన్, సాఫ్ట్ అప్రువ్డ్. ✆ 95531 28393, 91054 33765. [P-1117]
- మచిలీపట్నం పోరు మగోడ్, ఇన్‌కూలాగా గుడి దగ్గరలో ఉన్న 2.07 సెంట్లు మెంబర్లకు అనువుగా ఇమీడే బంగ్లాలకు ఉన్న సౌలం అమ్మబడును కు కలదు. సంప్రదించండి ✆ 93965 68125 [P-8015]
- గుణదల రైల్వే స్టేషన్ బస